ప్రతి సంవత్సరమునందు రెండు ఆయనములుంటాయి. ఒకటి ఉత్తరాయణము. రెండవది ాయనము. సూర్యుడు మకరరేఖపై పుష్యమాసములో ప్రవేశించినప్పుడు ఉత్తరాయణమంటారు. ఆషాఢ ములో సూర్యుడు కర్కాటక రాశిలో ప్రవేశించినప్పుడు దక్షిణాయణము అంటారు. ఈ పుష్యము ఒకవి పవిత్రతకు చిహ్నము. దీని పూర్ణిమ మార్గశిరమాసము. మార్గశిరమాసము అన్ని మాసములకు శిరస్సు ది. శరీరమునకు శిరస్సు ఎంత ప్రధానమో మాసములలో మార్గశిరము అంత ప్రధానము. అందువలనే ుందు కూడా మాసములందు మార్గశిరమాసము నేను అన్నాడు శ్రీ కృష్ణుడు. మార్గశిర పుష్యములలో ుడు మకర రాశిలో ప్రవేశిస్తాడు. దీనిని ఉత్తరాయణమంటారు. దక్షిణాయణము పితృదేవతలకు ని ఉత్తరాయణము దేవతలకు ప్రీతి యని. దక్షిణాయనము దేవతలకు రాత్రి. ఉత్తరాయణము లకు పగటి వేళ. కనుక యీరెండు ఆయనములు చేరి సంవత్సరము వుంటుంది. భూమిపైనున్న ప్రజ ుది ఒక సంవత్సరముగా రూపొందింది. మానవులకు ఒక సంవత్సర కాలము భగవంతునికి ఒక ఈ విధంగా కాలమానములు మనము ప్రమాణ రీతిగా చూచినప్పుడు మనకాలమునకు, యీ దివ్య లమునకు చాలా భేదము కనుపిస్తోంది. ఈ భూమిపైన తిరిగే సంచారమునకు, మానసిక సంచారమ ైవ సంచారమునకు చాలా భేదా కనుపిస్తోంది. దక్షిణాయనమనేది సూర్యచంద్రాదులు ఉత్తరంలో ంచి దక్షిణం వైపుగా అస్తమిస్తున్నారు. ఉత్తరాయణములో దక్షిణంలో ప్రవేశించి ఉత్తరములో ుతున్నారు.

సూర్యచంద్రాదులకు ఉదయము, అస్తమయము అనేది లేదు. ఈరెండింటి యందున్న ాన్ని మనం వైజ్ఞానికంగా పరీక్ష చేసినప్పుడు భూమధ్యరేఖపైకి సూర్యచంద్రాదులు వచ్చినప్పుడు అంటారు. ఈ భూమధ్య రేఖ క్రిందకి పోయినప్పుడు రాత్రి అంటారు. రాత్రింబవలు భూమి కదలిక యేర్పడినవి. ప్రాకృతమైన దృష్టిలో మనం చూసినప్పుడు ఇండియాకు పగలుగా వున్నప్పుడు ాకు రాత్రిగా వుంటుంది. మనకిప్పుడు సాయంకాలం ఆరుగంటలు. అమెరికన్సుకు early ning 6 o'clock గా వుంటుంది. 11 లేక 12 గంటలు వ్యత్యాసము ఉంటుంది. ఈ విధముగా భూమిపైన ్యత్యాసములు. దైవికంగా చూచినప్పుడు ఇవేవి వుండవు.

సూర్యుడు ఉత్తరం వైపు ప్రయాణము సలుపుతున్న సమయమును ఉత్తరాయణమంటారు. మార్గంలో ప్రవేశించునట్లు చేసేదే ఉత్తరాయణము. ఉత్తమ మార్గమనగా దివ్యమైన భవ్యమైన

దైవ సంబంధమైన మార్గము ఉత్తరాయణము. రాయల్ రోడ్డు. దైవత్వాన్ని పొందటానికి అతి సమీపములో వుంటుంది. శారీరకంగా కూడా దీనికి ఒక పవిత్రమైన పుష్టి, సంతుష్టిని అందించే మార్గము ఈ చలికాలము దేహరీతిగా మనము చూసినప్పుడు చక్కని ఆరోగ్యమునందించే సమయం. ఇలాంటి వైభవంతో ప్రవేశిస్తుంది సంక్రాంతి.

దినకరుడు శాంతుడై తోచె
దినములంతయు కురుచనయ్యె
చలిగాలి చురుకు హెచ్చె
పొలమునందున రేని సద్దువెన్నెల లోన
కుప్పల నూర్చి కాపులు గొంతు నెత్తి
పదములను పాడ దొడగిరి.
పచ్చ పువ్వులు జనుప చేలకు
ముత్యాల సరులు గూర్చె
మిరప పండు కుంకుమ మెఱుపు దాల్చె
బంతిపువ్వులు మొగము లల్లంత విప్పె
మన గృహంబుల ధాన్యసంపదలు నిల్పె
సరసురాలైన సంక్రాంతి పండుగా చ్చె.

ఇలాంటి వైభవాలతో యీ సంక్రాంతి ప్రవేశిస్తోంది. భౌతికంగా, లౌకికంగా, ఆధ్యాత్మికంగా యిది చాలా ఆదర్శవంతమైన నెల. ఇలాంటి నెలలో మానవత్వాన్ని దివ్యత్వంవైపు మరల్చటానికి చక్కని సమయము. ఈ సంక్రాంతి బాలురు మొదలు వృద్ధుల వరకు అందరికీ ఆనందము అందించే దినము. ఈ సంక్రాంతికి మూడు దినములు ప్రధానమైనవి. మొదటి దినము భోగి. రెండవ దినము సంక్రాంతి. మూడవ దినము కనుమ మొట్టమొదటి దినము స్నానము చేసి నూతన వస్త్రములు ధరించి మన యింటికి పచ్చని తోరణములు కట్టి యింటి ముంగిటంతా పేడనీరు చల్లి అనేక రకములుగా ముగ్గులు వేసి ఆకర్షణీయంగా అందంగా వుండేటట్లు తీర్చిదిద్దుతారు. ఈ పేడనీరు చల్లటంలో అర్థము వుంటున్నది. ఈ చల్లని వాతావరణములో అనేక రకములైన క్రిమికీటకములంతా నేలపైన వాలి వుంటాయి. ఈ పేడనీరు చల్లినప్పుడు ఆ విషక్రిములన్నీ దూరమైపోతాయి. ఆరోగ్యమునకు యిది అత్యవసరమైనది. ఇంతే కాకుండా గృహములకు పచ్చని తోరణములు కడుతున్నాము. ఈ పచ్చని తోరణములు కట్టటంలో అంతరార్థమేమిటి? నిరంతరము శాంతి సౌఖ్యములతో మనం జీవించాలి. కళ్యాణాకరంగా వుండాలి. పాత తోరణములు తీసివేసి కొత్త తోర

ాలు కడుతున్నాము. పాతగుడ్డలు వదలి కొత్త గుడ్డలు మనం ధరిస్తున్నాము. కానీ పాత భావాలు వదలి కొత్త భావా
లు మనం స్వీకరించటం లేదు.

గృహములకంతా వెల్ల వేస్తున్నాం. కారణం ఏమిటి? పాత విషయాలన్నీ పోయి కొత్త భావాలు
మనలో ప్రవేశించాలి. మనం నివసించే గృహానికి మాత్రం నూతనత్వము నందిస్తున్నాం. కానీ జీవితత్వమైన
కే పాతత్వానికి నూతనత్వాన్ని అందించటం లేదు. మనకు గృహము ఒక నివాసమైనప్పుడు జీవునకు దేహము
ఒక నివాసస్థానము. దీనికి కూడా సరియైన నూతనత్వము నందిస్తున్నామా? ఎంతకాలమైనా యీ పాతవి, రో
తకే యిందులో యిమిడిపోతున్నాయి. కానీ నూతనమైన పవిత్రమైన భావాలు లోపల ప్రవేశించటం లేదు.
కనుక యీ సంక్రాంతి నాడు యీ పాత రోతలు దూరం చేసి నూతనమైన పవిత్రమైన భావాలు ప్రవేశపెట్టాలి.
ంతి అనగా మార్పు. సంక్రాంతి అనగా సత్సంబంధమైన విషయాలతో మనం మార్పు చెందాలి.

సారూప్యము, సాలోక్యము, సామీప్యము, సాయుజ్యము. ఈ సకారమనేది దైవత్వానికి మంచి
ర్తు. సాలోక్యమనగా - సత్సంబంధమైన లోకంలో వుండటం. ఏమిరా ఏ లోకంలో వున్నావు అంటాం. అనగా
దేనిని చింతిస్తున్నావని. సాయితత్వమే సాలోక్యము. సామీప్యమనగా దగ్గరకు రావటం. సారూప్యమనగా బ్రహ్మ
లో బ్రహ్మైవ భవతి అనగా రెండూ ఒకటిగా రూపొందటం. నీవు నేను అనే భేదములు వదలి, తన పర
నే భేదములు విసర్జించి అన్నీ ఒకటే అనే సత్యాన్ని గుర్తింపచేసేది సారూప్యము. సాయుజ్యమనగా
రిపోవటం. గంగ, గోదావరి, కృష్ణ, కావేరి, తుంగ భద్ర యిలాంటి జీవనదులు పుణ్యనదులన్నీ ఎంతో దూర
నుండి ప్రవహిస్తున్నాయి. ఎంతో దూరం నుండి వచ్చే సమయంలో అనేక వంపులు తిరిగి, అనేక మాలిన్య
లములను చేర్చుకొని నురుగులతో బురదలతో ప్రవహిస్తూ వుంటాయి. కానీ తిరిగి సముద్రములో చేరట
ప్పటికి ఆ వంపులంతా పోతాయి. తన యొక్క గుణములను కూడను విసర్జిస్తుంది. తన రూపము కూడను వి
సర్జిస్తుంది. తన నామము కూడను విసర్జిస్తుంది. సముద్రములో చేరటప్పటికి సముద్ర రూపము సముద్ర
ముము పొందుతుంది. సముద్రములో చేరిన తరువాత గోదావరి ఎవరు చూపగలరు. గంగ ఎవరు
చూపగలరు. గంగాజలము చాలా మధురంగా వుంటుంది. కానీ దానిని కోల్పోయింది. సముద్రములో
క్కటిగా చేరటం వలన అద్వైతమునే పొందుతుంది. జీవత్వముగానీ, దైవత్వముగానీ, మానవత్వముగానీ
రుగుపడి పోతుంది. రెండూ ఒకటై పోతాయి. అదే సాయుజ్యము. ఆ సాయుజ్యతత్వాన్ని పొందే నిమి
త్తమై సాలోక్యము ప్రారంభించాలి. సాలోక్యములో ప్రారంభించి సారూప్యము వరకు మన ప్రయాణము ను
పకూడదు. మనము మన గ్రామములో బయలుదేరి ప్రశాంతినిలయము రావాలని ప్రయత్నించి మధ్య
లో నిల్చిపోతే ప్రశాంతినిలయము లేదు నీవు బయలుదేరిన స్థానము లేదు. రెండూ లేవు. ఉభయభ్ర
ష్టత్వం ఉపరిసన్న్యాసమై పోతుంది. అక్కడ స్వస్థానము లేదు యిక్కడ పరస్థానము లేదు. మధ్యస్థానం త్రిశంకు

స్వర్గం లాగే వుంటుంది. అక్కడ అన్నివిధాలా ప్రమాదమే. యింట్లో వున్నామంటె యింత పొట్టకు వేయవచ్చు. గచ్చును చేరుతే ఆనందముగా వుండవచ్చు. మధ్యలో నిల్చిపోతే నీకు కూడు పెట్టేవాడు కూడా వుండడు. తలదాచుకోటానికి కూడను స్థానము చిక్కదు. దేహాన్ని కూడను రక్షించుకోలేవు. మనము ఏకబ్రహ్మ చేరాలని బయలుదేరామో ఆ చేరేంతవరకు ప్రయాణమును ఆపకూడదు.

దీనినే ఏకాంత భక్తి అన్నారు. దీనినే అనన్య భక్తి అన్నారు. దీనినే పరిపూర్ణ భక్తి అన్నారు. దీనినే పరాభక్తి అన్నారు. నీవు సంకల్పించుకున్న సంకల్పము సిద్ధించే వరకు యింక ఎలాంటి వికల్పములకు అవకాశమునందించరాదు. మధ్యమధ్య వచ్చిన సంకల్పాలకంతా స్థానమిస్తే యేది నీవు చేయలేవు. దీని తామే వ్యర్థమై పోతుంది.

పట్టిన దేదియో పట్టునే పట్టితివి.
పట్టువెగ్గెడు దాక అట్టె యుండు
కోరిన దేదియో కోరనే కోరితివి
కోర్కె చెల్లెడు దాక కొలచి యుండు
అడిగిన దేదియో అడగనే అడిగితివి
అడిగిన దిడు దాక విడవకుండు
తలచిన దేదియో తలచనే తలచితివి
తలపు తీరెడు దాక తరలకుండు
పోరు పడలేక తానైన బ్రోవవలయు
ఇడలు తెలియక నీవైన అడగవలయు
అంతియేగాని మధ్యలో ఆపివేసి
తిరిగి పోవుట భక్తుని దీక్ష కాదు.

ఆ దీక్ష మనం పట్టాలి.

పూర్వము సత్యహరిశ్చంద్రుడు సత్యమునకంకితమయ్యాడు. ఆ సమయంలో అతనిని అనేక పరీక్షలు వెంటాడినాయి. విశ్వామిత్రుడు అతనికి ఎన్నో రకములైన పరీక్షలు పెట్టాడు. రాజ్యభ్రష్టుని గావించాడు. భార్యను కూడను అమ్ముకున్నాడు. కొడుకును కూడ అడవికి పంపాడు. సత్యము మాత్రము లక్ష్యమునందుంచుకున్నాడు. అలాంటి దీక్షను పట్టినప్పుడు ఎలాంటి కష్టాలైనా కలుగుతూ వుంటాయి. 'కూటికి లేక అల్లాడుచున్న స్త్రీ నిరుపేద కష్టంబు పెరుగునట్లు' ఈ జీవితములో పలయే విధమైన ఆహారము లేకుండా అనేకవిధములుగా బాధపడుతున్న సమయంలో మరింత బాధలు పెరుగుతుంటాయి. ఇవన్నీ భగవంతుడు

పెట్టే పరీక్షలు. ఎందుకు పెట్టాలి పరీక్షలు. పరీక్షలు పెడితేనే ఉన్నతస్థాయికి పోయి మీరు చేరుతారు. మీరు ఇప్పుడు 1st year BA, BCom, BSc లో వున్నారు. మను పరీక్షలే లేక పోతే జీవితమంతా 1st year లోనే వుండాలి. పరీక్షలు పెట్టకాలంటి మీరు ఉన్నతస్థాయికి ఒక క్లాసు నుండి మరొక క్లాసుకు పోతుంటూ పైకి ఎక్కటానికి ఇవన్నీ సోపానాలు. పరీక్షలే నాకక్కర లేదంటే రక్షణే వుండదు. పరిరక్షణే పరీక్ష. మిమ్మల్ని రక్షించేదే పరీక్ష. అది మీరు గుర్తించాలి. మీరు పరీక్షకు మాత్రం సిద్ధమవుతున్నారు కాని ఆ పరీక్షలో వున్న బాధలకు కూడా మీరు సిద్ధంగా వుండాలి. వాటిని ఎదుర్కొటానికి మీరు సంసిద్ధులై వుండాలి.

ఉన్నత స్థాయి అయిన సాయుజ్యము పొందాలనుకుంటే కొన్ని బాధలను ఎదుర్కోవాలి. ఆ సాయుజ్యమును పొందటానికి, బాధలను ఎదుర్కొనటానికి ఉత్తరాయణ కాలము ఉత్తమైనది. ఈ కాలములో పని ఎక్కువ శ్రమ వుండదు. ఈ సంక్రాంతి పండుగ చాలా ఆనందముగా అనుభవిస్తారు. ఎలాంటిదంటే చిన్న చిన్న పిల్లలకంతా చాలా ఉత్సాహాన్ని కలిగిస్తుంది. ఈ పండుగ నాడు కొత్తగా పెళ్ళైన అల్లుళ్లను, ఆడబిడ్డలను ఇంటికి పిలిపించుకుంటారు. వారికి నూతన వస్త్రములు పెడతారు.

అత్తగారింటికేగుమో ఓ కొత్త పెండ్లి కొడుకా అందు నీకు ఎక్కువ సుఖంబు
ముద్దు మరదలు నీతోడ ముచ్చటాడు
వదిన మాటికి నీతోడ వరుసలాడు
ఊరివారందరు అతి గారాబముగ మన్ననలు సలుపుదురు
మామ కూడ అడుగులకు మడుగులొత్తుదురు
పోయిరావయ్యా అత్తవారింటికి నీవు.

అని ఆశీర్వదిస్తారు తల్లిదండ్రులు.

తమ్మన్నదా రమన్న గంగిరెద్దు దాసుడడుగా
వెండి జిల్లయు మనవాడి దండె కలదు
ముక్కులందు బైడి కాడయు
పంగనామంబులు
వెంట గంగిరెద్దు
చేతి మొన కోల తన పేరు చెప్పుచుండు
ఊరు నడివీధి నాడుచు
అల శ్రీరామునకు సీతమ్మనిచ్చి పెండ్లి గావించు
ఆ వేడ్క చూచి కానుకలిచ్చి వస్త్రము కదలిరండు.

ఒక ఆవును సీతగాను ఒక ఎద్దును శ్రీరామునిగాను పెట్టుకొని ఆటలాడిస్తారు యీ నాడు. దాని కోసమే మొనికాల మీద పేరు చెప్పచుండు'. ముల్లు కట్టిన అనేక విధములుగా ప్రాక్టీసు చేయిస్తూ వుంటారు. వాని మాటలను తగిన ప్రకారం ఆపశువు తల ఊగాడుతుంది. వాడు చెప్పుతూ వుంటాడు. 'ఓ అమ్మా సీతమ్మా రామ చంద్రుడు సకల గుణవంతుడు. అతని సౌందర్యము యీలోకములో ఎవరికి లేదు. ధర్మమే అతని స్వరూపాన్ని ధరించింది. అలాంటి పవిత్రమైన పరమాత్ముని నీవు పెండ్లి చేసుకుంటావా?' అని అడుగుతాడు. దానికి ట్రైనింగు యిస్తారు. అప్పుడు అది ఏమంటుంది? తల వూపుతుంది. చేసుకుంటాను అంటుంది. మరి తరువాత 'అమ్మా శ్రీరామచంద్రుడు ధర్మము ధర్మమని రాజ్యమునే వదలి పోతాడు. అతని రంగు చూస్తే శాశ్వతమైన నల్లని రంగు. అతను ఒక మాటపై వుండేవాడు కాదు. ప్రజాక్షేమమే తనక్షేమముగా తలచి భార్యపిల్లల్నైనా వదలి పోతాడు. మహాత్యాగి. కనుక నీవు అతనిని పెండ్లి చేసుకుంటావా?' అంటే వద్దు అంటుంది. ఈ సంక్రాంతినాడు జీవాత్మ పరమాత్మ సంబంధమైన నాటకాలు ఎక్కువ ఆడుతూ వుంటారు. జంతువులతో కూడను ఆడుతూ వుంటారు. ఈ సంక్రాంతి దినము పశు పక్షి మృగాదులతో బాటు పరమాత్మ చింత సలిపే దినము.

ఈ పుష్యమాసము చాలా పుష్టినందించేది. మానసికంగా, శారీరకంగా ఆధ్యాత్మిక పుష్టిని అందిస్తుంది. ఉత్తరాయణము అని చెప్పటంలోపల దివ్యమైన అంతరార్థములుంటున్నాయి. దైవము వైపునకు ప్రయాణం చేయటం. మనస్సును దైవము వైపుకు మరల్చటం. శారీరక, మానసిక, ఆధ్యాత్మిక బలాలు మూడు సంతుష్టిగా వుండినప్పుడే మానవత్వము సార్థకమవుతుంది. శారీర మానసికములు పుష్టిగా వుండి ఆధ్యాత్మికముగా పుష్టి లేకపోతే ఏమాత్రము శాంతిని పొందలేరు. శారీరకంగా, ఆధ్యాత్మికంగా వుండికూడను మానసికంగా లేకపోతే అప్పుడు కూడను పూర్ణత్వము పొందలేడు. ఒకవేళ మానసికంగా, ఆధ్యాత్మికంగా బాగా వుండుండి శరీరము బలహీనముగా వుంటే దాని వలన కూడ మనం యేమీ చేయలేము. కనుక ఆరోగ్యమే మహా భాగ్యము. ధర్మార్థ కామ మోక్షములకు ఆరోగ్యము ప్రధానము. ఆరోగ్యము సరిలేకపోతే దగ్గర వుండిన గులాబి పుష్పము కూడా ఎత్తి ప్రక్కన పెట్టలేడు. ఆరోగ్యముగా వున్నప్పుడు పెద్ద మూటనైన ప్రక్కన ఎత్తి పెట్టగలడు. మనం ఆరోగ్యం పొందాలనుకుంటే యీ సంక్రాంతి మకర రేఖపైన సూర్యుడు ప్రవేశించినప్పటి నుండి విటమిన్ సి, విటమిన్ డి, విటమిన్ ఎ. ప్రోటీన్లు యీ సూర్యరశ్మినుంచి లభిస్తాయి. ఈ సూర్యునిలో హీలియం, హైడ్రోజనులున్నాయి. ఈ హీలియం అగ్నిని ఆర్పివేస్తుంది. హైడ్రోజను అగ్నిని మండింపు చేస్తుంది. ఇట్టి విరుద్ధమైనవి సూర్యునిలో వుంటున్నాయి. ఈ సూర్యుని తేజస్సు వలనే యీ జగత్తులో వృక్షములుగానీ, పంటలుగానీ, ఫలములుగానీ, పశువులుగానీ, ఋతువులుగానీ, దినములుగానీ అనేక రకములుగా మార్పు చెందటానికి అవకాశము వుంటున్నది. ప్రతి మనిషిలోపల ఆక్సిజను, హైడ్రోజన్, నైట్రోజన్, కార్బన్ యీ నాలుగు వుంటున్నాయి. ఈ నాలింటిలో ఒక్కటి లేకపోయినా మనిషి పరిపూర్ణుడు కాలేడు. ఈ నాలుగు శక్తులు సూర్యుని నుండే వస్తున్నాయి.

సూక్ష్మతత్వము లోపల యింతటి పవిత్రము, పటుత్వము వుంటున్నాయి. అట్టి సూర్యుడే సర్వజ్ఞుడై పోయి, జగత్తుకు ప్రకాశాన్ని అందించేవాడై కూడా ఉత్తర దిశకు ప్రయాణము చేస్తున్నాడు. అనగా ఈశ్వరుని వైపు.

(5) ఈశ్వరుడనగా ఎవరు? కేవలము జటాజూట ధారియై చంద్రుని ధరించుకొని గంగను ప్రవహింప చేస్తూ సర్పములను ధరిస్తుండే రూపము కాదు. ఈశ్వరుడనగా సకలైశ్వర్య స్వరూపుడు. ఈశ్వరత్వమునకు మనము యేదో ప్రాపంచిక దృష్టితో ఆకారము నిర్ణయించుకుంటున్నాం. ఈశ్వరత్వమనగా సకలైశ్వర్యము. జ్ఞానమొక ఐశ్వర్యం. ఆరోగ్యము ఒక ఐశ్వర్యం. సంపద ఒక ఐశ్వర్యం. సకలైశ్వర్యములను అందించేవాడు ఈశ్వరుడు. అంతర్ దృష్టిని అభివృద్ధి పరచుకోటమే ఉత్తరాయణము యొక్క విశిష్టత.

కన్నులు తెరచి చూస్తే బయటి ప్రపంచమే కనుపిస్తుంది. కన్నులు మూసి చూస్తే అంతః ప్రపంచము మనకు అర్థమవుతుంది. ఎంతటి మూర్ఖుడైనప్పటికి కన్నులు తెరుస్తే కొన్ని సామానులైనా చూడగలడు. పండితుడు పామరుడని భేదము కాదు యిక్కడ. శ్రద్ధ భక్తి వుండాలి. శ్రద్ధ లేని వాడు ఎంత పండితుడైనప్పటికి ప్రయోజనం లేదు. శ్రద్ధ గలిగిన వాడు ఏ పాండిత్యము లేకపోయినప్పటికి ఆ భావము పవిత్రత పొందగలడు. పండితాః సమదర్శినః అన్నారు. భేదములతో వాదించి బోధించే వారు పండితుడు కాదు. వాదే వాదే లభతే వైరం వాదనకు దిగకూడదు. వాదన లేకుండా భేదములు చూడకుండా దివ్యత్వము శాంతము తో మనము అనుభవించటానికి యీ ఉత్తరాయణము ఎంతో ఉపయోగపడుతుంది. మానవ మనస్సును శాంతమైన మార్గాన్ని నిరూపిస్తుంది. కనుక యీ దైవత్వమనేది పరమశాంతి తో పవిత్రతతో ఆరోగ్య సంబంధమైన భాగ్యభాగ్యములతో అన్నింటితో కూడినది.

(6) ఒకానొక సమయములోపల విష్ణువు లోక సంబంధమైన అర్థాన్ని నిరూపించే నిమిత్తమై లక్ష్మితో పాచికలాడుతున్నాడు. లక్ష్మి అనగా ధనము. ఈ లోకములోని మానవులు ధనాన్ని గౌరవిస్తారా దైవాన్ని గౌరవిస్తారా చూడాలని అనుకున్నారు. లక్ష్మి చెప్పిందట 'ఓ విష్ణూ! నీకేమి తెలుసు. అందరూ నన్నే గౌరవిస్తారు. నిన్నెవరు గౌరవించటం లేదు' అంది. 'నన్ను గౌరవించినట్లు నిన్ను ఎవరు గౌరవించరు'. అంది. అతను చెప్పాడు 'నిన్ను గౌరవించేవారు కోటాను కోట్లు వుంటున్నారు. నన్ను గౌరవించేవారు అల్పసంఖ్యలో వుంటున్నారు. కాని తక్కువ సంఖ్యలో వున్నప్పటికి వారి తత్వము చాలా గొప్పది' అన్నాడు. ఒక టీస్పూను cow milk ఎంత పవిత్రంగా వుంటుందో barrel of donkey milk ఎంత అపవిత్రంగా వుంటుందో అంత. నిన్ను గౌరవించేవారు donkey milk లాంటి వారు. నిన్ను ఆశ్రయిస్తారు. అన్ని విధాలా పై మరచిపోతారు. కష్టకడపటికి నిన్ను కూడా మరచిపోతారు. నన్ను ఆశించేవారు నన్ను నిరంతరము హృదయములో భద్రము చేసుకుంటారు. దానికి ఏమి సాక్ష్యము అని అడిగింది. ఆడవారు వాదన చేస్తారు కదా! అందుకోసం యిద్దరు పాచికలాడారు. నేను గెలుస్తానా నేను గెలుస్తానా? ఇద్దరు పాచికలాడుతున్నారు. ఈ సమయంలో రావె ఈశ్వర కావవె అన్నాడు. ఎవరు? గజరాజు.

ఆడుతున్నాడు. ఈ పాచికలలో గజములు, అశ్వములు అన్నీ వుంటుంటాయి. అప్పుడు గుఱ్ఱమును తప్పించి ఏనుగును కాపాడుకో అందిట. ఆయన గజాన్ని రక్షించుకోవాలని ఆలోచిస్తున్నప్పుడు ఇక్కడనుండి రావే ఈశ్వర అని ప్రార్థిస్తూ వున్నాది గజము. ఇక్కడ యీ గజాన్ని రక్షించాలి. అక్కడ ఆ గజాన్ని రక్షించాలి. విన్నాడు గజమా వస్తున్నాను తొందర పడవద్దు అన్నాడు. ఈమె చెప్పింది ఈ గజాన్ని తప్పించుకోటానికి నాటకాలాడుతున్నావు ముందు యీ గజమును కాపాడు తరువాత యింకో గజమును కాపాడుదువుగాని అంటూ వుంది. ఈమె ధోరణి యీమెది. ఆయన ధోరణి ఆయనది. లేచిపోతున్నాడు. ఇద్దరిలో ఎవరు జయిస్తారో చూద్దామని ఒకటిగలూ గవ్వుంటున్నాడు నారద మహర్షి. ఈయన పాచికలు వదిలి పరుగెత్తి పోతున్నాడు. ఏమి పిచ్చిపట్టినట్లు పోతున్నాడు ఏమాశ్చర్యము అంది లక్ష్మి నారదునితో. ఆయన చెప్పాడు. ఎవరినో రక్షించటానికి వెడుతున్నాడు. రక్షించటానికి పోవునప్పుడు చక్రము గాని శంఖము గాని తీసుకు పోవటంలేదు. ఇంత తమాషాగా ఆటలాడుతున్న లక్ష్మి యీ భక్త రక్షణ కోసమై వెడుతున్న విష్ణువును చూచి చాలా దిగ్భ్రాంతి చెందింది. ఒక సందర్భములో యీ fun వుంటుంది గాని దైవత్వంలో పోయేటప్పటికి యివంతా అంతర్ధానమై పోతాయి. అక్కడ ఒక్కటే ఆశ్చర్యకరమైన ఆనందకరమైన తత్వము. 'ఏమి చేసేది నేనిప్పుడు' అని నారదుని అడిగింది. 'నీవో అడుగండమ్మా ఆయనని' అన్నాడు. ఈమె అడగటానికి వెళ్ళడం చక్కగా వర్ణించాడు.

అడిగెదనని కడు వడిజను
అడిగిన తన మగడు నుడుగడని నెడ నుడుగున్
వెడ వెడ సిడి ముడి తడబడ
అడిగెడదు జడిమ అడిగిన ఎడలన్.

అడిగినప్పటికి తన మగడు చెప్పుతాడో చెప్పడో. తొందర పాటులో కొప్పు కూడా వూడిపోయింది. ఈపైట జారిపోయింది. భయంతో నిండిపోయిందట. అడుగుపెట్టలేదు అడుగు వేయ లేదు. అప్పుడు అన్నాడు ఎంతటి భక్త అయినప్పటికి భక్త సంరక్షణ సమయములో పల సతి కూడను అంత దిగ్భ్రాంతి చెందుతుందని అంతరార్థము. కేవలము లోకసంబంధమైన విషయాలలో భార్యాభర్తలుగాని భక్తసంరక్షణకు పోయిన యిద్దరు విరుద్ధంగా మారిపోతారు. పైట మరచిపోయింది. ఆయన సర్వము మరచిపోయాడు. దివ్యత్వమును పొందాలనుకున్నప్పుడు ఆర్తితో ప్రార్థన సలుపుతే చాలు. ప్రార్థన కేవలము పెదవి నుంచి కాదు. హృదయమునుంచి రావాలి. హృదయమునుండి ప్రార్థన వచ్చిందంటే ఒక్కసారి దేవునిదగ్గర ఒక shock మాదిరి కొట్టేస్తుంది. మించు మాదిరి క్షణంలో చేరిపోతుంది. శబ్దము చేరటానికి 'టైము తీసుకుంటుంది. నక్షత్రాల వెలుతురు భూమిపైన రావటానికి 'టైము తీసుకుంటుంది. కానీ దైవానుగ్రహము

625019009

కలగటానికి టైము లేదు. ఎన్ని కోట్ల మైళ్ళ దూరమైనా క్షణమైనా అవసరం లేదు. టైమే లేదు దానికి. ఎందుకంటె కాలస్వరూపుడు తానే. కాయమును మింగేది కాలము. కాలాన్ని మింగేవాడు పరమాత్ముడు. నీవు హృదయ పూర్వకంగా ప్రార్థిస్తే చాలు. ఆ ప్రార్థనకు ఈ ఉత్తరాయణం ఆరునెలలు కూడను చాలా ఉత్తమమైనది. కనుకనే చాలామంది ఋషులు, యోగులు, సన్యాసులు నిరంతరము ధ్యానములో నిమగ్నులై వుంటారు. ఈ ఉత్తరాయణ కాలము ఏదో సూర్యుడు ఉత్తరమునకు ప్రయాణము చేస్తున్న మాత్రమున మనకు వచ్చే ఫలమేమని భావించకూడదు.

1990 జనవరి 25వ తేదీ గురువారం, త్రయీబృందావనంలో భగవాన్ బాబావారి దివ్యోపన్యాసం.